కథ



# విధి విధానం

అత్తివిల్లి బాలసుబ్రహ్మణ్యం

రాత్రి ఎనిమిది గంటలయ్యింది. కాంతారావు చేతిలో సూట్ కేసు నుంచుకొని, రైల్వే స్టేషన్ చేరాడు. ఒక సెకండ్ క్లాసు టిక్కెట్ కొనుక్కొని, ఇంకా ట్రెయిన్ రానందున రైల్వే బుక్ స్టాల్‌లో ఒక మ్యాగజైన్ కొని, తిరగేయసాగాడు. ఇంతలో ట్రెయిన్ వస్తున్నదని సూచనగా బెల్ మోగింది. కాంతారావు ఎలర్ట్ అయ్యారు.

ప్లాట్ ఫారం అంతా రణగొణధ్వనులతో, టీ, కాఫీలూ, పళ్లూ, తినుబండారాలు అమ్మేవాళ్ల కేకలతో ప్రతిధ్వనిస్తూ, కోలాహలంగా వుంది. లైసెన్స్‌డ్ కూలీలు హడావుడిగా ఇటూ, అటూ తిరుగుతున్నారు. వచ్చేవాళ్లు, వెళ్లేవాళ్లతో వాళ్ల వాళ్ల బంధుమిత్రసపరివారంగా అక్కడ విపరీతమైన రద్దీగా, హడావుడిగా వుంది.

ఆ సమయంలో పెద్దగా శబ్దం చేస్తూ, ట్రెయిన్ వచ్చి, ఒక్క కుదుపుతో ఆగిపోయింది. దిగేవాళ్ల, ఎక్కేవాళ్ల రణగొణ ధ్వనులు మిన్నుముట్టాయి. త్వరత్వరగా దిగబోయేవాళ్లకీ, తొందరగా తొందరగా ఎక్కబోయేవాళ్లకీ-తలల మీద బరువులతో లైసెన్స్ కూలీలు అడ్డం పడుతున్నారు.

కాంతారావు ఒక సెకండ్ క్లాస్ కంపార్ట్‌మెంట్ లోనికి అతికష్టం మీద ప్రవేశించగలిగాడు. అందులో అట్టే జనం లేరు. ఎవరో ఇద్దరు బెంగాలీ దంపతులు, వారి పాపతో ఏదో మాట్లాడుకుంటున్నారు. ఒక కిటికీ పక్కన కనబడిన సీటు మీద కాంతారావు చతికిలబడి, సూట్ కేసుని పక్కగా పెట్టుకున్నాడు. ఇందాక కొన్న మ్యాగజైన్ ఒడిలో వుంచుకుని తిరగేయసాగాడు.

ఈ లోగా బెల్ మోగింది. ట్రెయిన్ మెల్లమెల్లగా కదులుతూ, క్రమంగా వేగాన్నందుకుంది. చలికాలం కావటం చేత, కిటికీలో నుండి రివ్వుమని చల్లటిగాలి వీస్తూ, గిలిగింతలు పెడుతూంది. కాంతారావు కిటికీ షట్టర్ మూసి, వెంట తెచ్చుకున్న స్వెట్టర్ ధరించి, ముఖానికి మఫ్లర్ చుట్టుకున్నాడు. కళ్లు పత్రికనే చూస్తున్నాయి గాని, నిద్రాదేవి దయతో అవి మెల్లగా మూతలు పడి-మరి కాస్సేపట్లో అతన్ని పూర్తిగా ఆమె కరుణతో వరించింది.

ఏదో స్టేషన్‌లో ట్రెయిన్ ఆగగానే, చటుక్కున కాంతారావుకి తెలివి వచ్చింది. కళ్లు నులుముకుంటూ, నిద్రావస్థలో కింద పడిన మ్యాగజైన్ అందుకొని భద్రపరుస్తూ, బెర్త్ మీంచి లేచి నించున్నాడు. కంపార్ట్‌మెంటు ఊచలు పట్టుకొని కాస్సేపు నిలబడ్డాడు.

ఇంతలో బెల్ మోగింది. ట్రెయిన్ కదులుతున్న సమయంలో, ఒక ముసలాయన ఆదరా బాదరాగా ఆ కంపార్ట్‌మెంట్ లోనికి ప్రవేశించాడు. కాంతారావు పరిశీలనగా పరికించాడు. ఆయనకు యాభై ఏళ్లుండొచ్చు. వార్ధక్యచిహ్నాలుగా శరీరమంతా ముడతలు పడి, జుత్తంతా తెల్లగా నెరసిపోయి వుంది. బట్టలన్నీ మాసికలుగా వున్నాయి. ఆత్రుతగా, హడావుడిగా ట్రెయిన్ ఎక్కడం వలన కాబోలు, వగరుస్తున్నాడు. గుండెలు ఎగిరెగిరి పడ్తున్నాయ్. ఊపిరి వడివడిగా తీస్తున్నాడు. ఆయన కాంతారావు కెదురుగా వున్న సీటు మీద మేను వాల్చాడు. ఆయన దగ్గర సామాను లేమీ లేనట్టున్నాయ్. ఆయన కూడా కాంతారావు కేసి పరీక్షగా చూశాడు. కొన్ని క్షణాలు మౌనంగా గడిచాయి. రైలు జోరందుకుంటూంది. ఈదురు గాలికి ఆయన కొద్దిగా వణుకు తుంటే, కాంతారావు తన దగ్గరున్న దుప్పటీ ఒకటి ఇచ్చి, కప్పుకోమన్నాడు. కాంతారావును, ఆయన కృతజ్ఞతాపూర్వకంగా చూశాడు. కాని చాలాసేపటి దాకా ఎవరూ ఏమీ మాట్లాడలేదు.

కొంత సేపటికి కాంతారావే మౌనానికి వీడ్కోలు చెబుతూ, ఆయనతో మాటలు కలిపాడు, ''మీ పేరేమిటండీ?'' అని ప్రశ్నిస్తూ

''పరంధామయ్య, నాయనా! నీ పేరేమిటి?''

''నా పేరు కాంతారావు. నేను చెన్నైలో డాక్టరుగా వుంటున్నాను. మిమ్మల్ని చూస్తుంటే, మీ పేరు వింటూవుంటే, ఎందుకో మీరు నా ఆత్మీయులేమో ననిపిస్తోంది. అభ్యంతరం అనుకోకపోతే మీరెవరో, మీ చరిత్ర ఏమిటో, ఎందుకిలా రాత్రిపూట వెంటెవరూ లేక, ఎటువంటి సామగ్రీ లేక, ఈ వయసులో మీ ప్రయాణమెటు సాగిస్తున్నారో చెప్తారా? అఫ్‌కోర్స్, నన్ను మీ ఆత్మీయుడుగా, శ్రేయోభిలాషిగా భావించి, నమ్మకముంచి చెప్పదలచుకొంటేనే సుమండీ!'' నవ్వుతూ, అభ్యర్థించేదు కాంతారావు, అతని చేతుల్ని తన చేతుల్లో

తీసుకుంటూ, పరంధామయ్య క్లుప్తంగా నవ్వాడు. ఆ నవ్వులో ఏవేవో విచారానందాలు ద్యోతకమమౌతున్నాయి.

"అయితే, నా విషాదగాథ చెప్తాను, బాబూ! విను. నా చిన్నప్పుడే తల్లిదండ్రులను కోల్పోయాను. కరుణార్ద్రమనస్కుడైన మా చిన్నాన్న పోషణలో చదువును కొనసాగించాను. ఆయనేమీ బాగా డబ్బున్నవాడు కాదు. మామూలు మధ్యతరగతి మనిషి. ఏదో చిన్న ఉద్యోగం చేస్తూ, ఇంట్లో వున్నప్పుడు చేతులు కాల్చుకుని, తనకూ, నాకూ ఇంత వండివారుస్తుండేవాడు. తన ఆగర్భదారిద్ర్యం ప్రభావమో, మరి ఇంకేదైనా కారణమో తెలియదు గాని, చిన్నాన్న పెళ్లి చేసుకోలేదు!

"చిన్నాన్న బొటాబొటి రాబడి మా ఇద్దరికీ ఇంత ముద్ద పెట్టగలిగిందే గాని, అడపాదడపా అవసరమయ్యే ఫీజులు, పుస్తకాలు, ఇతరత్రా నా ఖర్చులకు సరిపడేది కాదు. ఫలితంగా త్వరలోనే నా చదువుకి స్వస్తిపలకక తప్పింది కాదు. మెట్రిక్యులేషన్తో నా చదువుకి మంగళం పాడి, ఏదో ఆ వూళ్లో నే చిన్న వుద్యోగంలో చేరాను.

"ఇంతలో ఒక రోజు హఠాత్తుగా, అనూహ్యంగా చిన్నాన్న మరణించాడు. దానితో ఈ ప్రపంచంలో నాకున్న ఒక్కొగానొక్క ఆధారమూ కనుమరుగైంది. ఇల్లూ, నా మనస్సూ శూన్యమైంది. చాలా రోజుల వరకు ఆ 'షాక్'లో నుండి నేను కోలుకోలేకపోయాను. నన్ను తిరిగి మనిషిని చేసి, ఈ ప్రపంచంలోనికి తీసుకువచ్చిన వ్యక్తి విశాలాక్షి!

"విశాలాక్షి ఎవరా అని ఆశ్చర్యపోతున్నావు కదూ? ఆమె కూడా నాతో పాటు మెట్రిక్ వరకు చదివింది. అంటే నా స్కూల్ మేట్, క్లాస్ మేట్ అన్నమాట! తనూ అంతటితో చదువు మానేసింది. దుఃఖసాగరంలో మునిగితేలుతున్న నను, ఆ్నమె ఓదార్చి, జీవితమంటే ఏమిటో చెప్పింది. అక్కున చేర్చుకుని ఆవేదన తీర్చింది. చిన్నాన్న హఠాన్మరణం, పిల్లాడికి నేర్పుతున్నట్టు ఎన్నెన్నో మాటలు నేర్పింది. ఎట్టకేలకు నా గొంతు విడింది. ప్రేమ పల్లవి పాడింది. జీవితం మా ఇద్దరికీ ఊసులు నేర్పింది. నా స్నేహితులు ఒత్తిడి చేసి, మా ఇద్దరినీ ఒకే గాట కట్టేశారు. మా దాంపత్యం సాఫీగా, హుందాగా సాగిపోయింది. కొన్నాళ్లకు మా అనురాగఫలితమొక ఆడశిశువుగా రూపాంతరం చెందింది. ముచ్చటగా ముద్దొస్తున్న ఆ ముద్దుపాపకి శాంత అని పేరు పెట్టాం.

"జీవితం ఆ సాంతం హాయిగా, సుఖంగా జరిగిపోతే ఇక ఆ మూలవిరాట్టును ఎవరు తలుచుకుంటారు? నేనంటూ ఈ సృష్టి లయకారుణ్ణొకడిని వున్నాను. నన్ను ఏ మాత్రంగానైనా మరచారా మీకు భంగపాటు తప్పదంటూ, దృష్టాంతాలు కోకొల్లలుగా చూపుతుంటాడా దేవదేవుడు!

"నేను పనిచేస్తున్న కంపెనీ ఉన్నట్టుండి దివాలా తీసింది. నా ఉద్యోగమూ వూడింది. నాకు బ్రతకడాని కెలాంటి ఆధారం దొరకలేదు. ఎక్కడా మరో ఉద్యోగం దొరకలేదు. ఇంట్లో ఉపవాసాలు ప్రారంభమయ్యాయి. ఒక రోజు తింటే మరో రోజు పస్తు. ఒక పూట కతికితే ఇంకో పూట కటికనీళ్లే మాకు దిక్కయ్యాయి. అప్పటికీ శాంత పదేళ్లపిల్ల. అందంగా, చురుక్కుగా, మట్టిలో మాణిక్యంలా మెరిసిపోతుండేది. ముఖంలో కట్టిపడేసే ఆకర్షణా, కళ్లలో లాలిత్యం, మాటల్లో పొందికా, నడవడిలో హుందాతనం ఆ వయసులోనే అది గుంభనంగా వుంటూ, క్లాసులో మటుకు టాప్లో వుండేది.

"కానీ, ఏం లాభం? డబ్బుఇబ్బంది వలన దాని స్కూలు ఫీజు కట్టలేకపోయాను. దాంతో దాని పేరు కొట్టేశారు.

"ఇంట్లో పరిస్థితులు చూస్తే నానాటికీ దిగజారసాగాయి. కూలీ, నాలీ చెయ్యడానికి నామోషీ అడ్డమెచ్చింది. పోనీ, నాలుగిళ్లలో భిక్షమెత్తుకుని, నన్నూ, నా మీద ఆధారపడ్డ వాళ్లనూ పోషించుకుందామంటే, అది పూలమ్మిన ఊళ్లో కట్టెలమ్మినట్లే వుంటుందనిపించి, ఆ ప్రయత్నం విరమించాను. పరిస్థితులు రోజురోజుకీ విషమిస్తున్నాయి. ఇంట్లో అపరదారిద్ర్యం, ఆకలి ఆర్తనాదాలు మరి చూడలేకపోయాను. ఆ రోజు అదే నన్ను ఎప్పుడూ కలలో కూడా తలవని పని చేయించిన దినం. ఆహారం లేక, ఇంటిల్లిపాదీ కటిక మంచి నీళ్లు తాగి, అప్పుడే పడుకొన్నాము. నాకు మాత్రం ఎప్పటికీ నిద్ర పట్టలేదు. అప్పటి మా స్థితి గురించి ఆలోచిస్తే, లోకం మీద పట్టరాని కోపం, అసహ్యం కలిగాయి నాకు. ఎవరో ప్రేరేపించినట్టు లేచాను. మెల్లగా తలుపు తెరచుకొని, వీధి లోకి కాలుపెట్టాను. నా అడుగులు నాకు తెలియకుండానే ఒక ధనవంతుని ఇంటి వైపు లాక్కెళ్లాయి.

"నిశీధిని నిశ్శబ్దం రాజ్యమేలుతూంది. చీకటి, అక్కడక్కడా తప్పించి-అంతా చీకటే. చీమ చిటుక్కుమన్నా వినిపించేటంతటి నిశ్శబ్దం. సర్వమానవాళినీ నిద్రాదేవత తన ఒళ్లో పరుండబెట్టుకుని జోకొడుతూంది. ఆ సమయంలో ఆ భయంకరనీరవనిశీధిలో, వణుకుతున్న శరీరంతో, కంపిస్తున్న మనసుతో, ప్రథమనేరం వలన కలిగిన భీతితో వీధిలో నడుస్తున్నాను.

"కానీ, దురదృష్టదేవత వలపు నా మీంచి ఇంకా దూరం కాలేదేమో-నన్నొక బీటు కానిస్టేబుల్ అటకాయించాడు. అనుమానాస్పదమైన నా నడక, కంపిస్తున్న స్వేదమయమైన నా దేహం, అతనికి సందేహం కలిగించాయి. ఫలితం సెంట్రల్ జైల్లో ఇనుప కటకటాల నడుమ, గాఢాంధకారమైన ఇరుకు గదిలో ఖైదీనైనాను. నా భార్య విశాలాక్షి, కూతురు శాంతల విషయం తెలియలేదు. నేనెంతగా అరచి, గగ్గోలుపెట్టినా నా మాటనెవరూ పట్టించుకోలేదు. ఆ పరిస్థితుల్లో-వాళ్లేమైవుంటారో, ఎలా బ్రతుకుతుంటారోననే ఆందోళన నన్ను ఉక్కిరిబిక్కిరి చేసింది. కంటి మీదకి తిన్నగా కునుకు రానీయకుండా చేసింది. ఆ విధంగా ఎన్ని రోజులు గడిచాయో నాకే తెలీదు.

"ఈ రోజే నా విడుదలకు ఆర్డర్ వచ్చిందేమో, జైలు నుండి నన్ను రిలీజ్ చేశారు. నా వాళ్ల గురించి అన్ని చోట్లా వాకబు చేశాను. కాని, వారేమయ్యారో, నాకు సమాచారం ఇచ్చే నాథుడే కరవయ్యాడు. చివరికి, ఆఖరి ప్రయత్నంగా వాళ్ల కోసం కలకత్తా వెళ్తున్నాను."

"విశాలాక్షి ఎవరా అని ఆశ్చర్యపోతున్నావు కదూ? ఆమె కూడా నాతో పాటు మెట్రిక్ వరకు చదివింది. అంటే నా స్కూల్ మేట్, క్లాస్ మేట్ అన్నమాట! తనూ అంతటితో చదువు మానేసింది. దుఃఖసాగరంలో మునిగితేలుతున్న నను, ఆ్నమె ఓదార్చి, జీవితమంటే ఏమిటో చెప్పింది. అక్కున చేర్చుకుని ఆవేదన తీర్చింది. చిన్నాన్న హఠాన్మరణం, పిల్లాడికి నేర్పుతున్నట్టు ఎన్నెన్నో మాటలు నేర్పింది. ఎట్టకేలకు నా గొంతు విడింది. ప్రేమ పల్లవి పాడింది. జీవితం మా ఇద్దరికీ ఊసులు నేర్పింది.


# తెలుసుకుందాం...?

6 లక్షల 37 వేల 700 చ.కి.మీ.ల వైశాల్యం, 85 లక్షల 91 వేల 625 మంది జనాభా ఉన్న సముద్రతీరదేశం



సోమాలియా. ఇటాలియన్ సోమాలీలాండ్ తూర్పు బ్రిటీష్ సోమాలీలాండ్‌ని కలిపి 1 జూలై 1960 సోమాలియాగా ఏర్పడింది. అక్కడ మాట్లాడే భాషలు సోమాలియా, ఆంగ్లం, అరబ్, ఇటాలియన్. ముస్లింమతం, వ్యవసాయప్రధానదేశం. దరిద్రం తాండవించే ఆ దేశంలో ఒక స్థిరమైన ప్రభుత్వపాలన లేదు. "దాచుకునే దొంగల దేశం"గా దానికి ముద్రపడింది. సముద్రపు దొంగలకిది మంచిస్థావరం. అక్కడి మామూలు వ్యక్తి సంవత్సర ఆదాయం 600 డాలర్లుంటే, సముద్రపు దొంగలు మాత్రం ఏడాదికి 30 వేల డాలర్లు సంపాదిస్తారు. ఆ డబ్బుతో అత్యాధునిక ఆయుధాల్ని, నౌకల్ని కొంటారు. వారిదగ్గర సెటిలైట్స్ ఫోన్లు కూడా ఉన్నాయి. 1992లో దుర్భరమైన కరవుకాటకాలతో, గృహయుద్ధాలతో అల్లాడింది ఆదేశం. 8 లక్షల పైగా జనం కెన్యా పారిపోయారు. సముద్రపు ఓడల్ని దారి మళ్లించి ఎత్తుకుపోవటం ఇక్కడ వ్యాపారంగా మారింది. దీని రాజధాని మొగాదిశల.

మనిషి చనిపోయినా కూడా ఖరీదే. చాలా ఖర్చు పెట్టాల్సి ఉంటుంది. మన దేశంలో రోజూ 20 వేలకు పైగా హిందువులు చనిపోతున్నారు. మరి శవదహనానికి కనీసం సరాసరి 3 1/2 క్వింటాళ్ల కట్టెలు కావాలి. ఇలా చేస్తూపోతే మనకి అడవులే మిగలవు. ఈ కట్టెలు కాల్చటం వల్ల వాతావరణ కాలుష్యం ఏర్పడటంతో పాటు, నదుల్లోని జలాలు




కూడా కలుషితమవుతున్నాయని పర్యావరణవేత్తలు హెచ్చరించటంతో ప్రస్తుతం విద్యుత్శవదహనాలు ఎక్కువగా జరుగుతున్నాయి. 1980లో ప్రభుత్వ ఆదేశాల మేరకే విద్యుత్ శవవాటికలు ప్రారంభమైనాయి. దీని వల్ల ఖర్చు కూడా తగ్గుతుంది. బ్రతికున్నన్నాళ్లు బాగా చూసుకుంటే చాలు. చనిపోయాక అనాథప్రేతంలా వదిలేయకుండా ఇలాంటి విద్యుత్ శ్మశానవాటికలకు చేర్చటమే మంచిది. మృతుని కళ్లను దానం చేయవచ్చు. మన తృప్తి కోసం కర్మకాండలు నిర్వహించి, బీదలూ, అనాథలకి అన్న-వస్త్రదానం చేస్తే చనిపోయినవారి ఆత్మశాంతి కలుగుతుంది.

— ఏ. రాజ్యశ్రీ

పరంధామయ్య తన సుదీర్ఘకథనం ముగించి భారంగా నిట్టూర్పు విడిచాడు. కాంతారావు ఆనందాశ్చర్యాలతో లేచి నిలబడ్డాడు. ఎంత ఆపుకుందామన్నా, ఆ హర్షాతిరేకానికి అతని కళ్లమ్మట నీళ్లు చిమ్మాయి. గౌరవభావంతో పరంధామయ్యకు పాదాభివందనం చేశాడు.

అయోమయంగా, వింతగా వీక్షిస్తున్న పరంధామయ్య రెండు చేతులూ తన చేతుల్లోకి తీసుకుంటూ "ఆహా, చూశారా! విధివిధానం ఎలా వుందో? ఇంక కనబడరేమోననుకుంటున్న మీరు, యిలా తలవని తలపుగా, అకస్మాత్తుగా ఈ రైల్లో నన్ను కలవడం, దైవలీల కాకపోతే, మరే మనమంటారు? నేను మీ అల్లుణ్ని, మామయ్యగారూ! ఆశ్చర్యపోకండి మీ ముద్దుల తనయ శాంతి భర్తను నేనే! అత్తగారు, అదే మీ ఆవిడ విశాలాక్షిగారు, కూడా నా దగ్గరే వున్నారు. వారిని నేనెలా కలుసుకున్నానో వివరంగా చెబుతాను, వినండి.



"ఒక రోజు నేను డిస్పెన్సరీకి వెళ్లగానే, ఒక అమ్మాయి సజల నయనాలతో నమస్కరిస్తూ, 'డాక్టరుగారూ! మా అమ్మ చాలా ప్రమాదస్థితిలో వుంది. మీరే మనుకోకుంటే, దయచేసి నా వెంట వచ్చి, ఆవిణ్ని చూసి, చికిత్స చేయండి ప్లీజ్!" అంది.

"నేను ఆ అమ్మాయితో కలిసి ఒక పూరింటికి వెళ్లాను. అక్కడ 40-45 ఏళ్ల వయసుండే స్త్రీ ఒకామె, అచేతనస్థితిలో వుంది. నేను వెంటనే ఆమెను పరీక్షించి, ఒక ఇంజెక్షన్ చేశాను. కొన్ని మందులు కూడా ఆ అమ్మాయి కొచ్చి, జాగ్రత్తగా చూస్తుండమని చెప్పి, డిస్పెన్సరీకి వచ్చాను. కానీ నా మనస్సంతా వాళ్ల మీదే వుంది. సాయంకాలం తిరిగి వెళ్లి ఆమెను పరీక్షించి, మరో ఇంజెక్షన్ ఇచ్చాను. అలా కొన్ని రోజులకామె ఆ వ్యాధి బారినుండి కోలుకుంది. నేను మాత్రం వాళ్ల దగ్గరికీ రోజూ వెళ్తుండేవాణ్ని.

"ఒక రోజు చనువు తీసుకుని మీ కథేమిటని అడిగేను. వాళ్లు తమ కథంతా చెప్పారు. వాళ్లెవరో కాదు, మీ భార్య విశాలాక్షీ కుమార్తె శాంతా. వాళ్ల దైన్యగాథకు చలించిన నేను, రోజూ వాళ్లని కలిసి, పరామర్శించి వస్తుండేవాడిని.

"కానీ, లోకం ఊరుకుంటుందా? నా పరోక్షంలో, నేనా అమ్మాయిని వుంచుకున్నానని కాకులై కూస్తున్నదని తెలుసుకున్నాను. ఇక ఆలస్యం చేస్తే లాభం లేదని, విశాలాక్షిగారికి విషయం విన్నవించి, శాంతని కూడా 'నన్ను పెళ్లి చేసుకోవడం నీకిష్టమేనా?' అనడిగాను. ఆమె అంగీకారంతో, విశాలాక్షిగారి దీవెనలతో మేమిద్దరం ఒక ఇంటివారమయ్యాం. పెళ్లిలో మీరు లేకపోవడం, మమ్మల్నెంతగానో వేధించింది. నేనూ పని మీద కలకత్తానే వెళ్తున్నాను. ఆ పని ముగిశాక ఇద్దరం చెన్నై వెళ్దాం" అంటుంటే, పరంధామయ్య ఆనందోత్సాహాలతో మేను పులకిస్తుండగా, అతన్ని గాఢాలింగనం చేసుకున్నాడు.